





నాటకాలు

భక్తి,జ్ఞాన,పురాణ,జానపద

చిరుతల భీమాంజనేయము







సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి



గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ


శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ



గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య



గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద



గురు సాయి బాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010004733

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc ×

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers
Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre
Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language

Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

చిరుతల భీమాంజనేయము

ఇయ్యది

మెదకుజిల్లాలో చేరిన మహంపురాణి కాపురస్థుడును

గట్టు హనుమదాఖ్య అన్నమాంబ ప్రథమ సుతుండగు


సకల భక్త సేవకుండగు

గట్టు లింగయ్య గుప్తచే

రచియింపబడె

చెర్వీరాల భాగయ్యగారి

ప్రోత్సాహమున అచ్చు వేయించబడినది.



ప్రకాశకులు:

కొండా శంకరయ్య

సికింద్రాబాద్ - హైద్రాబాద్ & వరంగల్.

1955

వెల I. G. 0-12-0

శ్రీ అంబాధిపాయైనమః



చిరుతల భీమాంజనేయము



ఉ॥ శ్రీరజతాద్రి మందిరుని శేషవిభూషుని లోక రక్షణున్ ◆ ఆరయ భక్తవంద్యుని మహాత్ముని శంభుని నీలకంఠునిన్ ◆ మారహరున్ సురార్చితు నుమాధవునిన్ పరమేశ్వరున్ దయా ◆ నీరధినిన్ మహేశ్వరుని నిత్య చరిత్రుని నాత్మ గొల్చెదన్ ॥

చం॥ పరగ యశోద గారవపు పట్టియునై కడు వ్రేత కాంతలన్ ◆ సురత సుఖాబ్ధులన్ దనుపుచుండి ఫణీంద్రుని గర్వ మొంచియున్ ◆ కరుణతో తల్లిదండ్రులను గాచియు కంసుని ద్రుంచి వైచియున్ ◆ పరమ ముదంబు పాండవుల పాలన జేసిన కృష్ణు వేడెదన్ ॥

వినాయక స్తుతి – దర్వు.

శ్రీగణాధిపా నిన్నే సేవించితి నను బ్రోవర । యోగివంద్య నను ప్రేమతో వేగమె దరి జేర్చుమిర ॥ శ్రీ ॥ వాసవార్చిత హే కరుణా సముద్ర ఓ దేవా । దాసాను దాసుడనని దయతో నను గావుమిర ॥ శ్రీ ॥ లంబోదర శ్రీకర హేరంబా ద్వైమాతుర । అంబా సుత తవ భృత్యుడ నయ్యా ననురక్షించర ॥ శ్రీ ॥ శరణాగత జనరక్షా । ధర తూపురాణి వాస । కరుణతోడ లింగాహ్వాయు కవిని నేలుమి దేవా ॥ శ్రీ ॥

శ్రీశారదా స్తుతి – దర్వు.

రావె శ్రీసరస్వతీ । బ్రోవవే ప్రేమమతి । రావెయిటుల్ । బ్రోవవెనన్ । దేవియికన్ । సేవకుడన్ । భావమునందున మిక్కిలి భక్తితో నేవేడినాడ ॥ రా ॥ ఇందురాగదే యికా । యిందుకోటి సమ ముఖా । యిందుయికన్ । పొందుగనన్ । డెందమునన్ । తొందరతోన్ ।

నందనుడను బ్రోచెదననుకొని నోదేవిత్వరగ ॥ రా ॥ దోషానంహారిణీ । దోసిలొగ్గుచుంటినీ । దాసుడను । వాసిగను । దోషమును । నాశమును। జేసి నన్ను నుద్ధరించగా శారదదేవి యింపు ॥ రా ॥ ధరను తూపురాణ పురీ । దాసవరద శుభకరీ । నిరతమును । పరగనిను । పరువకను । స్మరి యించిన । పరగ లింగయాఖ్యునకు పరములు నివ్వగను యిందు ॥ రా ॥

జ్యోతిర్లింగస్తుతి – దరువు.

శ్రీశివలింగా । పరమేశ గోరాట్‌తురంగ । శ్రీశైల మల్లేశ్వర శ్రీ సేతువ రామేశ్వర । కాశీ విశ్వేశ మహాకాళేశ్వర ఘృష్ణేశ్వర ॥ శ్రీ ॥ సౌరాష్ట్ర సోమనాథ । శ్రీపరళి వైద్యనాథ । దారుక నాగనాథ । డాకిని శ్రీభీమశంకర ॥ శ్రీ ॥ హిమాలయ కేదార । హే త్ర్యంబక గౌతమీశ । నమోస్తుతే ఓంకార మమలేశ్వర మాంపాహి ॥ శ్రీ ॥ కరుణానిధి శేష భూష । గంగాధర లోకపోష । ధర తూపురాణి భక్తవరుల రక్షించుమయ్యా ॥ శ్రీశివ ॥

దరువు.

శరణని వేడెదను । నిరతమును । శరణని వేడెదను । హరుని హరిని శ్రీపరమేష్టినిశం । కరురాణిని భార్గవిని వాణిని ॥ శర ॥ వీరభద్రుని కుమారు గజాస్యుని । భైరవు నంది ప్రమథులనునే ॥ శర ॥ సాత్యవతే యుని చ్యవను దధీచిని । సూతు మృకండుసుతుడాది మునులను ॥ శర ॥ సోముని భానుని శ్రీపావకుని । భూమాతను గంగామహాదేవిని ॥ శర॥ బస వేశ్వరుని పరగసోమేశుని । వసుధచెన్నబసవని కన్నప్పను ॥ శర ॥ జ్ఞాన దేవుని తుకారామప్రభు । పూనినామదేవుని కబీరును ॥ శర ॥ ననుగని యును సుతుడనుచును దయతో । డను రక్షణజేసిన తలిదండ్రుల ॥ శర ॥ నతి దయతోడను కృతిమార్గముయొక । స్థితినెరిగించిన శ్రీవిఠ్ఠలును ॥ శర॥

కవితా గురు స్తుతి.

సీ॥ ఏ మహనీయుండు ప్రేమచేతను నాకు ♦ యతి ప్రాస లక్షణ స్థితియు దెలిపె ♦ యేమహనీయుండు ప్రేమచేతనునాకు ♦ కృతిమార్గమెరి గించె నతులితముగ ♦ యేమహనీయుండు ప్రేమచే నిస్సంశ ♦ యంబుగ కృతిజేయు మనుచుబలికె ♦ యే మహనీయుండు ప్రేమచే హస్తంబు ♦

శిరముపై నిడియు నాశీర్వదించె॥ గీ॥ ఏమహనీయుడునునాకు ప్రేమచేత ♦ సోమశేఖరుపైనను శుభమునొంద ♦ యంకితంబుకృతింపుమటంచుదెలిపె♦ యట్టికవిగురుడగు విఠ్ఠలాఖ్యగొల్తు॥

కం॥ పరగను కోదండంబును ♦ ధరలో నొకనాడునైన ♦ వగిలించకనూ ♦ కరుణించి చదువు జెప్పిన ♦ యగురుడగ సాల్వోగు లింగయాఖ్యుని గొలతున్ ॥

వ॥ ఇట్లిష్టదేవతాభివందనం బాచరించి సకల సద్గురు పుంగవుల పాదపద్మంబు లెదలో స్మరించి నాయొనర్పంబూనిన శ్రీమహా భారతాంతర్గతంబగు భీమాంజనేయ చరిత్రంబునను కథాక్రమం బెట్టిదనిన.

పంచపాండవులు రాకడ – దరువు.

పాండునృపతి సత్పుత్రులమూ । పాండవులము సుచరిత్రులమూ । భండనంబులోపల శత్రృవులను । ఖండఖండలుగ చెండివేసెదము ॥ పాం ॥ నార వస్త్రములు గట్టియునూ । నడవియందునా దిరుగుచునూ । చారు నేత్ర గంభీరశూర సుకుమారగాత్రులము మేరుధీరులము ॥పాం॥ భరత వంశములో బుట్టితిమీ । ద్వారకవాసుని నమ్మితిమీ । కరుణతోవిఠ్ఠలకవి వరునేలిన । ధరణి తూపురాకహరుని స్తుతింతుము ॥ పాం ॥

ధర్మరాజు సేవకునితో

వ॥ సేవకా యిటురమ్మా.

సేవకుడు వచ్చి నమస్కరించి

వ॥ ప్రభో యేమి ఆజ్ఞ.

ధర్మరాజు

వ॥ నీవు తక్షణమే ద్రౌపతిని దోడుకొనిరమ్మా.

సేవకుడు

వ॥ దేవా అలాగే దోడుకొని వచ్చువాడను.

ద్రౌపతి రాకడ – దరువు.

శ్రీపరమేశ కరుణాపయోధి జగధీశ ॥ శ్రీపరమే ॥ గోపతివాహన యీశ తాపసనుతలోకేశ । పాపహరణ శ్రీశంకర శ్రీపతివంద్యాగిరీశ ॥శ్రీ॥

మంగళాంగ ధవళాంగ । మదనభంగ భసితాంగ । గంగాధర త్రి
పుర భంగా భసితాంగ శంభో ॥ శ్రీ ॥ వాసవాంబి సురపోషా । వాసుదేవ
శశిభూషా । భాసుర తూపురాణి వాస విఠ్ఠలాఖ్యపోష ॥ శ్రీ ॥

(సేవకుడు వచ్చి)

వ॥ తల్లీ వందనములు. ప్రభువులు మిమ్ము దోడుకొని రమ్మనిరి.
ద్రౌ॥ సేవకా పదుము పోదము.

(అని పాండవుల కడకువచ్చి)

ద్రౌ-వ॥ ప్రభువులకు నమస్కరింపుచున్నాను. ఏమి యాజ్ఞ.
ధ-వ॥ చెలియా యేమియు లేదు. కూర్చుండుము.

ధర్మరాజు భీమునితో

దరువు.

యెంతకష్టంబు వచ్చె యేమిజేతుము నిక । యింతా పాపములు
మనము యేమిజేసితిమో భీమ ॥ యెం ॥

వ॥ సోదరా భీమ మనము పూర్వజన్మమున యేమి పాపము
జేసితిమొ యీ జన్మములో మనకు యింతటి కష్టము సంభవించెను.

భీముడు ధర్మరాజుతో

చిం తెందుకయ్యా మీాకు సలుపిడిన కౌరవులను । అంతకుని సన్నిధికి
నిపుడు అంపింతు జూడుమన్న ॥ చిం ॥

వ॥ అన్నయ్యా యేల వ్యసనంబు జెందెదవు తాము ఆజ్ఞ నొసం
గినచో యిదే క్షణంబున బోయి ఆ దుర్మార్గులైన కౌరవులను
వధియించు వాడను.

ధర్మరాజు అర్జునునితో

వనమునందున నుండు మనుచు యీా బ్రహ్మదేవు । డును వ్రాసె
నేమొ అర్జుననాకు దెల్యదాయ ॥ వన ॥

వ॥ అర్జునా బ్రహ్మదేవుడు వనవాసమందు నుండుమని వ్రాసెను
కాబోలు అందుగురించి మనకు యీా గతి సంభవించెను.

అర్జునుడు ధర్మరాజుతో

అనుమానమేల జేతువయ్యా తా మాజ్ఞనిచ్చి । నను బోయి

కౌరవులను దునుమాడి వత్తునన్న ॥ అను ॥

వ॥ అన్నయ్యా పూజ్యులగు తాము ఆజ్ఞ నొసంగినచో యిప్పుడే పోయి ఆ దుర్యోధనాదుల వధించి మీకు పట్టాభిషేకము చేయువాడను.

ధర్మరాజు నకులునితో

కనక సింహాసనంబునను గూర్చుండేటి మనము । వనవాసమందు నుండవలసె ఓ తమ్మి నకుల ॥ కన ॥

వ॥ తమ్ముడా నకులా మణిమయ రత్నఖచితమగు సింహాసనముపై గూర్చుండి రాజ్యము పరిపాలించునట్టి మనము యీ వనములో నివసించ వలసెగదా.

నకులుడు ధర్మరాజుతో

ననుబొమ్మటంచు నాజ్ఞయును నిచ్చినను సుయోధ । నుని ద్రుంచి నీకు పట్టమును గట్టువాడనన్న ॥ నను ॥

వ॥ అగ్రజా దేవరవారు నాకు సెలవిడినచో యిప్పుడే పోయి ఆదుర్మార్గులను వధించువాడను.

ధర్మరాజు సహదేవునితో

భూవల్లభులచె కప్పములు గొనియేటి మనము । యీ వనమున నుండి శ్రమలు యెంతో పడవలసెగద ॥ భూ ॥

వ॥ అనుజా సమస్త రాజన్యులచే కప్పములు బడయునట్టి మనము ఇప్పుడు అడవిలోనుండి అతి ఆయాసములపాలు కావచ్చెగద.

సహదేవుడు ధర్మరాజుతో

నీవ్రా సెలవిడిన బోయి నిపుడే కౌరవుల ద్రుంతు । దేవా దీవించియు నిపుడే బొమ్మని సన్ను బంపు ॥ నీ ॥

వ॥ అన్నయ్యా దయామయుండవై నాకు సెలవిడినచో ఆ కౌరవాధములను ద్రుంచి యిపుడే వచ్చువాడను.

ధర్మరాజు ద్రౌపతితో

లలనా కడుభోగభాగ్యములు బొందు నీవు యిపుడు । చలి ఎండ యనకను అడవిలో నుండవలసె అయ్యో ॥ ల ॥

వ॥ లలనామణి సకల దాసీజంబులచే వివిధ పరిచర్యలు బడయు

నీవు చలి యెండ యనక యీ యడవిలో నుండి పలువిధ అవస్థలు పొందవలసె గద.

ద్రౌపతి ధర్మరాజుతో

ఇలనాథ యెందుకిటుల దెలియనైతివి కౌర । వులు జేయు క్రూర కార్యము నాకుదోచదాయె ॥ ఇ ॥

వ॥ మనోహరా ఆదుర్మార్గులైన కౌరవులు జేయు క్రూర కార్యములు యెంతమాత్రము దెలియనైతివిగద.

ధర్మరాజు

కరుణాతో శ్రీవిఠ్ఠల కవిని రక్షించినట్టి । ధర తూపురాణి పొరి హరుని భజియింతాము ॥ కరు ॥

వ॥ సోదరులారా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడగు ఆ పరమేశ్వరుని మనము భజియించినచో ఆ మహాత్ముడే మన కష్టంబుల బాపగలడు. తమ్ములారా మన రక్షకుండగు శ్రీకృష్ణుని ధ్యానింతము.

పంచపాండవులు శ్రీకృష్ణుని ధ్యానించుట

దరువు.

ద్వారకపొరిశాహరీ । శ్రీకృష్ణ । దామోదర చక్రధారి । మార కోటి సమశరీర । మంగళాంగ మేరుధీర । కారుణ్యానిధి కేశవా । శ్రీకృష్ణ । కరుణతో మమ్ముల గావరా ॥ ద్వా ॥ నందకుమార మునిజన వందిత సంగరశూర । వందనములు జేసెదామయా । శ్రీకృష్ణ । పొందుగమము బ్రోవుమయ్యా ॥ ద్వా ॥ వాసవార్చితా ఉపేంద్ర వామన శ్రీగోవిందా । దాసాన దాసులమయ్యా । శ్రీకృష్ణ । దయతో రక్షించుమయ్యా ॥ ద్వార ॥ ధర తూపురాణివాస । పరగ విఠ్ఠలాఖ్యపోష । పరమపురుష శ్రీనివాస । శ్రీకృష్ణ । భక్తరక్ష శౌరిశ్రీశ ॥ ద్వార ॥

ధర్మ-వ॥ సోదరులారా మీరలు పోయి కందమూల ఫలంబులు తీసుకరండు.

సం - వ॥ వారు పోవుచున్నంత ద్రౌపతి భీమునితో యేమనుచున్నది.

ద్రౌ-వ॥ నాథా గంధమాదన పర్వతము విహరించి అందలి దృశ్యం బుల వీక్షించి రావలయునని కోర్కె గలదు ఆజ్ఞ నొసంగినచో తమ వెంట వచ్చెదానను. భీ-వ॥ చెలియా అటులైనచో నావెంట రమ్ము.

సం-వ॥ భీముడు ద్రౌపతితో గూడి గంధమాదన పర్వతము సమీపమునకు బోయి గంధమాదన పర్వతమును ద్రౌపతి వర్ణించుట.

ద్రౌ - దరువు.

కనుగొనుమయ్యా । ఈ గంధమాదనాద్రి నిపుడు । కనుగొనుమయ్యా ॥ యనవరతంబును నెడతెగకను వచ్చెటి నీటి ధార । లును గాంచిన నాయొక్క మనమునకును ఆనందమాయె ॥ కను ॥ ఆకాశంబునకు వేగ నంటియున్నట్లుదోచు । ప్రాకటంబుగను యెత్తు పరగ గల్గియుండె గద ॥ కను ॥ ఎక్కడ జూచిన లెక్కకు మిక్కిలిగను వృక్షంబులు । గ్రిక్కిననుండియు చల్లని గాడ్పు వీచుచుండె ఆహా ॥కను॥ కరుణతో విశ్వ లాఖ్యకాచిన మాపురాణి । పురిసిలయుండైన శ్రీహరినీనుతియింపుమను ॥

సం-వ॥ ఇట్లు భీముడు ద్రౌపతి గంధమాదనపర్వతము విహరించుచుండగా గాలిచే నొక కమలము వీరి యెదుట బడగా ఆ కమలమును తీసుకొని ద్రౌపతి భీమునితో.



ద్రౌ - భీ - వాదం - దరువు.

ద్రౌ॥ కనుగొనుమానాథా । ఈ సహస్రపత్ర కమలమునిపుడు ॥

కనుగొనుమానాథా ॥ మనమెన్నడు చూడని అద్భుతమ్ము । దెనుగుపుట్టె
యీ తామరకమలము ॥ కను ॥

వ॥ నాథా చూడుము యీ సహస్ర పత్ర కమలము యెంతో
రమణీయమై యున్నది.

భీ॥ వనితరో యిటుదెమ్మా । క్రన్ననా పుష్పంబునుజూచెద ఓ ॥
వనితరో యిటుదెమ్మా ॥ కనుల కింపు సయ్యెను చూడ సుమా । సమయు
చాల వచ్చుచునుండెను వో ॥ వ ॥

వ॥ మనోహారీ ఆహా యేమి సోయగము ఇటుదెమ్ము చూచెదను.

ద్రౌ॥ ఇదుగో చూడు దేవా । నాకిట్టి పుష్పములు గావలెనను
చును ॥ ఇదుగోచూడు దేవా ॥ నాదు మదిలోగల్గెను యిది సుమీగ ।
పదములు మ్రొక్కెద పరగదెమ్మియిక ॥ ఇ ॥

వ॥ దేవా యీపుష్పముచూడగ యిటువంటి పుష్పములు గావలె
నని కోర్కె జనించినది గావున దయగలవాడవై యిట్టి పుష్పములు దెచ్చి
నాకోర్కె దీర్చుము నీకు నమస్కరించెదను.

భీ॥ ముదితరో నేనిపుడూ । బోయెదను యిట్టి పుష్పంబులకోరకై ॥
ముదితరో నేనిపుడూ ॥ మదనధ్వంసకు పాదపద్మములు । మదిలోవేడుచు
నిదె తొందరతో ॥ ము ॥

వ॥ చెలియా ఆ కైలాస నిలయుడగు శంకరుని పాద పద్మములు
నమ్మి యిదే క్షణంబున యీశాన్యదిశకు బోయి యిట్టిపుష్పముల దెచ్చె
వాడను.

వ॥ ప్రేయసీ నీవు యీ పుష్పమును దీసుకొని మన పర్ణశాల
కేగుము నేను యిదే క్షణమున బోయి నీవు గోరిన పుష్పంబులు దెచ్చె
వాడను.

సం - వ॥ ద్రౌపతి పర్ణశాలకు పోగా భీముడు తామర పుష్ప
ములకై పోవుట.

భీ - దరువు.

పరుగువారి కమలంబుల కొరకై । శరభంబులను సంహరింపుచు । కరుల శీర్షములను గసచేస్తుంచుచు । ధరణిలోన శార్దూలంబులనూ । బరి మారుచ్చుచు పతి త్వరితంబుగను ॥ న ॥ గిరులెన్నియు నెక్కుచును దిగుచును । పరగను భల్లూకముల జంపుచును । సరగున ఖడ్గమృగముల జీల్చుచును । పరమేశ్వరుని ప్రస్తుతిజేయుచు ॥ న ॥

ఆ॥ వె॥ వసుధ నాకు యెదురు వచ్చువాడు నున్నట్టి ♦ క్రూర మృగంబుల గూల్చి వేసి ♦ పోవుచుంటిగాని పోంపుగ బాహంబు ♦ నిపుడు గల్గె నేను యేమి సేతు ॥

సం-వ॥ అని నడుచుచు పోవుచు అటుయిటు చూచినంతలో వక సరోవరము నగుపడగా యచటికిపోయి.

గీ॥ ఈసరోవరమందునా భాసురముగా ♦ నీరు తృప్తిగ ద్రావియు నిచట విశ్ర ♦ మించి శంఖంబు పూరింతు సంచితముగ ♦ అడవిలోనున్న మృగములు యన్ని రహుడియు ॥

సం-వ॥ అని విశ్రమించి భీముండు శంఖమును పూరించినంతలో.

—(ఆంజనేయులు రాకడ)—

దరువు.

అంజనిపుత్రుడ అతిబలవంతుడ । ఆంజనేయుడను నేగనరా । వీ । రాంజనేయుడను నేగనరా ॥ అం ॥ నూరు యోజనంబులుగల శరధిని । నేర్పుతో దాటిన వీరుడరా ॥ అం ॥ రణమున రాక్షసులను నెందరినో । దునుమాడిన మహాఘనుడనురా ॥ అం ॥ భాసుర తూపురాణ యీశుని నిరతము ధ్యానజేయు మృదుభాషుడరా ॥ అం ॥

వ॥ అంత భీముండు చేయు శంఖధ్వనిని విన్నవాడై.

అంజ-వ॥ సామాన్య మానవులు సంచరించుటకు వీలులేనిదై అతి కష్టతరంబౌ నీస్థలమునకు యెవరో మానవులు వచ్చి శంఖమును పూరిం

చిరి యెవరు కావచ్చును. కాని యిక్కడికి వచ్చినవాడు వచ్చి శంఖ మును పూరించినవాడు సామాన్యమానవుడు కాడు. నాకంటె అధికుడు కూడ గొప్ప బలవంతుడే అయి యుండవచ్చును. (అని దివ్యదృష్టితో గాంచి) ఆహా! యేమి నా భాగ్యము. నా సోదరుడగు భీముడే వచ్చు చున్నాడు వాడు యెక్కడినుండికూడ పోకుండునట్లు చేసి యీ దారి నుండియే బోవునట్లు చేసెద యిందుకు యేమి చేయవలె.

గీ॥ ఈవనమునందు త్రోవలు యెన్నిగలవొ ♦ అన్ని త్రోవలను చెట్లు నడ్డమేసి ♦ ఇట్టి దారిని నుండియు నిచట యేమి ♦ తెలియనట్లు పరుండియు నలరువాడ ॥

వ॥ ఈ వనమునందు అన్నిత్రోవలకునుండ చెట్లను సరిగ అడ్డముగా వేసి యీ వొక్క దారియే యుంచి యిచట రామధ్యానంబు చేయుచు పరుండువాడ.

దరువు.

శ్రీరఘువీరా । గంభీరా మణిహార హారి ॥ శ్రీరఘువీరా ॥ మార కోటి సమశరీర మంగళాంగ సుగుణధీర । కౌసల్యా హృదయశౌరి నారాయణ వాసుదేవ ॥ శ్రీ ॥ దశరథనృపు ప్రియపుత్ర । దామోదర సచ్చరిత్ర । దశకంఠుని దృంచినట్టి దైవము నీకిదె జోహారు ॥ శ్రీ ॥ వాస వాది సురవంద్యా వామన శ్రీగోవిందా । భాసురముగ నాపుణ్యాది భక్త పోషణా ముకుంద ॥ శ్రీ ॥

వ॥ ఇపుడు నా తోకధ్వని జేసి యీ మార్గమునకు అడ్డముగా పరుండువాడ.

(అని మార్గమునకు అడ్డముగా పరుండియుండును)

భీముడు నడచుచు

వ॥ ఏమీ యీమార్గమునకు చెట్లు నరికి అడ్డముగా పెట్టిరెవ్వరు (తోక ధ్వని విని) యీ ధ్వని సింహనాదమా కాదు. శంఖ ధ్వనియా కాదు లేక మృగముల కూతలా కావు యేదైకావచ్చును న్వియీ ధ్వని

బట్టి యీ మార్గమునుండే పోవువాడను.

(కొంతవరకు నడిచి హనుమంతునిగాంచి)

వ॥ ఈ కోతి నిర్భయముగా త్రోవకు అడ్డముగా శయనించి యుండెను మంచిది సింహనాదము చేసి యీ కోతిని లేపువాడను.

సం—వ॥ అపుడు సింహనాదము చేయగా హనుమంతుడు కన్నులు విప్పి చూచి భీమునితో.

హను – చం॥ మనుజవరేణ్యా నీదు మనమందున యేమి భయంబు లేక యీ ♦ వనమున కేల వచ్చితివి వచ్చియు వృద్ధుడ రోగ బాధచే ♦ తను శయనించు నాకడకు తామసగదెంచియు లేప న్యాయమా ♦ దనరగ విన్నవించుము యథార్థముగా తమరెవ్వరో యిలన్ ॥

వ॥ అయ్యా యిట్టి ఘోరారణ్యమునకు యేలాటి భయంబులేక యెట్లువచ్చితివి వచ్చి నీదారి నీవుపోక ముదుసలినై రోగబాధలచే అలసి శయనించు నాకడకు వచ్చి సింహనాద మొనరించి నా నిద్ర భంగము గావించుట నీకు న్యాయమా యిదియునుంగాక నీవు యెవ్వండవు నీనామ మెయ్యది మనుష్యుల కగోచరంబగు యీ వనమున కెట్లు వచ్చితివి యిచ్చటికిరాను బహు నశక్యంబు వచ్చినందులకు అమృత కల్పంబులయిన యీ ఫలంబుల నొసగెద భుజించి క్రమ్మర నీదారి పొమ్ము.

భీ—వ॥ కపీంద్రా ఇందువంశజుడగు పాండు మహారాజు ధర్మపత్ని యగు కుంతిదేవికి వాయుదేవుని వరంబున జన్మించినాడను. నా నామధే యము భీమసేనుడు నేను సహస్రపత్రి కమలంబుల కొరకు పోవుచున్నా డను. నాకు దారి నివ్వనిచో శత యోజన విస్తీర్ణంబైన సముద్రము లంఘించిపోయిన హనుమంతుని విధమున నిన్ను నీపర్వతమును లంఘించి పోవువాడను.

(హనుమంతుడు భీమునితో)

కం॥ మనుజాధిప ఆమారుతి ♦ జననీ జనకులును నెవరు సాహసు

డయి యే ♦ పనికొరకై నాతడు యా ♦ వసధిని లంఘించిపోయె వాసిగ జెపుమా ॥

వ॥ రాజేంద్రా హనుమంతు డెన్నడు యితని పలివంగ్రము తెలిసినది అతడు యేకార్యమునుగురించి సముద్రమును లంఘించిపోయెను నాకు స్పష్ట మెరింగించుము.

భీముని - పాట.

వినుమి దెలిపెదా । ఆవీరుని మహామహిమలు ॥ వినుమి దెలిపెదా ॥ ఘనపుణ్యుండగు కేసరి వనితయైన శ్రీ అంజని । కని శ్రీ వాయుసు వరంబు నను బుట్టె నా ఘనుండు ॥ వి ॥ జననంబొందియును చిన్న తనమున నే భానుకడకు । జనెను సురనాథునిచే రణమును నొసగించె సతుడు ॥ వి ॥ ఇన వంశజుడైన రాము యింతియైన జానకికై । వసధిని లంఘించియు పోయెను లంకాపురమునకు ॥ వి ॥ లంకాపురముసకుజోయి లంకిణి గర్వం బణంచి । పంకజాక్షియా జానకి మాతను తా గాంచెనపుడు ॥ వి ॥ సీతతో జట తావచ్చిన స్థితియును నంతయును చెప్పి । ఖ్యాతిగ కోపముతో నా అశోక వనము విరిచివేసె ॥ వి ॥ రాక్షసులను సంహరించి రావణుని పుత్రుడైన । అక్షయకుమరుని వధించి సరయు లంకసంతగాల్చె ॥ వి ॥ సౌమిత్రిమూర్ఛ బడగ సంజీవిని దెచ్చిలేపె । ఆ మహాత్ము మహిమలు వన్నగ నాదు వశంబు గాదు ॥ వి ॥ కరుణతోడ శ్రీవిఠ్ఠల కవిని రక్షించువాడు । ధర తూపురాణి భక్తవరుల కాపాడువాడు ॥ వి ॥

వ॥ కపీంద్రా! ఆతడు చేసిన ఘనకార్యములు యింక యెన్నియో కలవు. నేనుకూడ హనుమంతునియంత బల పరాక్రమంబులు గలవాడను నాపౌరుషము జూపవలయును.

హను-గీ॥ అయ్యా నేను ముసలివాడనయ్యా లేవ ♦ బోదమన్నను నాచేతగాదు నిపుడు ♦ గాన దయజేసి నాదు తోకయును జరిపి ♦ పొమ్ము నీదారి నీవు యో బుధవరేణ్యా ॥

వ॥ అయ్యా ముసలివాడను లేచుటకుకూడ శక్తిలేక యున్నాను గనుక దయచేసి నాతోకనుజరిపి నీదారినిపొమ్ము.

భీ-వ॥ రణరంగమందు శత్రువులను జీల్చి చెండాడునట్టి హస్తముతో నా యీ తోకను ముట్టుట. నా వామహస్తముతో జరుపువాడను (అని ఎడమచేయితో జరుపబోవును) జరుగకుండుట జూచి.

వ॥ పదివేల గజములబలముగల శక్తిగల్గు నేను నా రెండు చేతులతో బట్టి జరిపినా జరుగదు యీ తోక. ఈతడు కోతిగాదు యెవరో మహానీయుడు.

భీ - దరువు.

తెలియజాలనయ్యా నో దేవా మీరలు యెవరో । వలరగ దయ జేసి త్వరగ నా కెఱిగింపుమయ్యా ॥ తెలి ॥ నన్ను పరీక్షించగ వానర రూపముతో వచ్చిన । పన్నగధరుడవో లేక పన్నగశయనుడవో నీవు॥ తెలి ॥ పరమేష్ఠివో షణ్ముఖుడవో భానుండవో చంద్రుండవో । సుర పతివో ధనదుడవో సిద్ధుండవో యే వేల్పువో ॥ తెలి ॥ కరుణతో విత్తలాక్ష్య కవిసి రక్షించినట్టి । ధర తూపురాణి పౌరి దాసుల నేలెటివాడవో ॥ తెలి ॥

సంధి-వ॥ అని భీముడు నమస్కరింపగా అంజనేయుడు నవ్వుచు.



అంజ-ఆ॥ సీ॥ వరగ కేసరిధర్మపత్నియా అంజని ♦ దేవికి శ్రీవాయు దేవు వరము ♦ వలన బుట్టినట్టివాడను నా పేరు ♦ అంజనేయుడండ్రు యువనియందు ॥

వ॥ భీమా నేను కేసరి ధర్మపత్నియగు అంజనిదేవికి వాయుదేవు వరమువలన బుట్టిన అంజనేయుడను నీవు నా అనుజుండవు తొల్లి శ్రీరామ చంద్రుడు నా భక్తికి మెచ్చి నాకీర్తి యెంతకాలము నిలుచునో అంత వరకు నీవు నిత్యుండవై యుండుమని వరంబొసంగె నేను శ్రీరామచంద్రుని ధ్యానించుచు నీప్రాంతబుననే నివసించుచుంటిని.

వ॥ భీముడు అంజనేయునిగా నెరింగి.

భీముడు – దర్వు.

శరణుజేతు । వో కరుణాకర సుందరస్వరూపనే ॥ శరణుజేతు ॥
దురితహరణ సోదరుడ నంచును । పరమ దయతో నను పాలనజేయుమి ॥

వ॥ హే పాపరహితుండనగు అన్నా దేవరవారి ప్రియ సోదరు డంచు పరిపూర్ణానుగ్రహముచే రక్షించెదరని మిక్కిలి వినయ పూర్వక ముగా ప్రార్థించుచున్నాడను.

దర్వు.

తెలియలేకా । నాడిన మాటల నేరము లెన్నకుడి ॥ తెలియలేకా ॥
సలలితముగ మీ చరణపద్మములె । గొలచువాడ నా కోరికదీర్చుమి ॥

వ॥ హే మహాత్మా తామని తెలియక నే బలికిన పలుకుల నేరము లెన్నవలదని మీయొక్క దివ్య చరణ కమలములకు జోహారు లర్పించు చున్నాడను.

దర్వు.

కరుణించుడీ । వో పరమపవిత్ర పంకజనేత్ర ॥ కరుణించుడీ ॥ ధరణి లోన విఠ్ఠలును నేలిన । పరగతూపురాళ్పురి మందిరనే ॥ శ ॥

వ॥ ఓ పుణ్యపురుషా శతయోజన విస్తీర్ణంబైన సముద్రమును లంఘించిన మీకు శత సహస్ర వందనము లర్పించుచున్నాడను.

సంధి-వ॥ అని యిట్లు మిక్కిలి వినయపూర్వకముగా ప్రార్థించు భీముని కౌగిలించుకొని.

అంజ-వ॥ సోదరా నీ భక్తికి కడు సంతసించితిని రమ్ము. అమృత తుల్యంబులయిన ఫలంబుల నొసంగెద భుజించుము.

ఆంజనేయుడు - భీముడు - రామధ్యానము జేయుట.

దర్వు.

శ్రీరఘురామ గంభీరరవికులసోమ । ధారుణిలో రావణాదిదైత్యుల ద్రుంచగ అయోధ్య । పొరిదశరథునకు కుమారుడవై జన్మించిన ॥శ్రీర॥౧॥ క్రూరతాటకినిద్రుంచి । ఘోరసుబాహుని వధించి । మారీచుని పారదోలి మునియాగముగాపాడిన ॥శ్రీర॥౨॥ రాతిగనుండునహల్యను । నాతిగ నొనరించియును । భూతేశు ధనుస్సువిరచి సీతను పరిణయమాడిన ॥శ్రీర ॥ ౩॥ జనకుడు కైకకునొసంగిన వరంబులను వినియు । వనితతో సౌమిత్రితోడ వనమునకు బోయినట్టి ॥శ్రీర॥ ౪॥ భరతుడు వేంచేసి పురంబునకు రమ్మనీ నుతించ । కరుణతోడ పాదుకలిడి భరతుని బంపించినట్టి ॥ శ్రీర ॥ ౫ ॥ ఖర దూషణ రాక్షసులను ఖండించియు రావణుండు । తరుణిని గొనిపోగ అనుజుతోసీతను వెదకినట్టి ॥ శ్రీర ॥ ౬ ॥ దారిలో జటాయువుచేతను సీతా స్థితియుదెలసి । ఘోరశరముచే వాలినిగూల్చి రవిసుతుని గాచిన ॥శ్రీర॥౭॥ చతురతతోశరధిదాటి కపులతోలంకకుబోయి । అతిదురాత్ముడౌ రావణు సుతులతో హతమొనరించిన ॥శ్రీర॥ ౮ ॥ పరగవిభీషణుని లంకపురమునకు నధిపతిగజేసి । ధరణిజపాతివ్రత్యము పరికించియుచేపట్టిన ॥శ్రీర॥౯॥ సతితో తమ్మునితోడను జని అయోధ్యకునూ భూ । పతియై ఏకాదశ సహస్రవర్షమిల నేలిన ॥ శ్రీర ॥ ౧౦ ॥ పరమపురుష మృదుభాష । పంకజనయనా రమేశ । ధరతూపురాణివాస వరగవిఠ్ఠలాఖ్యపోష ॥ శ్రీరఘు ॥౧౧॥

అని యిద్దరు గూర్చుండగా

భీమాంజనేయ- వాదము - దర్వు.

భీ॥ మా అన్నరో వినుమా । నా మనవిని ఆలకించుమా ॥

వ॥ అన్నయ్యా నాయొక్క మనవిని ఆలకించవలయును.

ఆం॥ నా అనుజుడ గనుమా । నీ మనవేదో నెరిగించుమా ॥

వ॥ సోదరా నీమనవి యెట్టిదో నెరిగించుము వినువాడను.

భీ॥ వనధిని లంఘించి । పోయినరూపు నాకు జూపు ॥

వ॥ అగ్రజా తొల్లి సముద్రము లంఘించిపోయిన నీ రూపము జూపించుము.

ఆం॥ మునుపటి నారూపు । నిపుడును నెట్టులా జూపింతు ॥

వ॥ తమ్ముడా మునుపటి రూపము నిప్పుడు నెట్లు జూపించువాడను.

భీ॥ ఎందుకొరకు జూపవు । ఈ సందేహామేలనయ్యా ॥

వ॥ మహాత్మా నీ సోదరుడనగు నాకు జూపించ నెందుకు సందేహాపడుచుంటిరి.

ఆం॥ సందేహాంబింత । నాయందు యేమాత్రము లేదు ॥

వ॥ భీమసేనా నీకు జూపించగ నాకు యేమాత్రము సందేహాము లేదు.

భీ॥ లేకుండిన నిపుడూ । నాకు యా రూపము జూపు ॥

వ॥ హే పుణ్యపురుషా అట్టి సందేహాము లేనిచో నాకు ఆ రూపము జూపుము.

ఆం॥ ఆ కాలము ధర్మ । యీ కాలమునందు లేదు ॥

వ॥ అనుజా ఆ త్రేతాయుగ కాలమందు గల ధర్మ యీ ద్వాపారయుగములో లేదు.

భీ॥ ఏకాలమూధర్మ । ఎట్లూ నుండునొ దెల్పండి ॥

వ॥ హే దయామయా యేకాలమందు ధర్మ ఎట్లు వర్తించునో దెలుపవలయును.

ఆం॥ నీకాయుగధర్మ । సాకల్యంబుగ నెరిగించెద ॥

వ॥ తమ్ముడా నీకు ఏయుగమందు ధర్మ యేలాగు వర్తించునో నెరింగించువాడను.

భీ॥ దయతో నెరిగించూ । విఠలునునేలిన వో దేవా ॥

వ॥ హే మహానీయూ నాయందు యనుగ్రహించిన వాడవై తెలుపవలయును.

ఆంజనేయుడు భీమునకు చతుర్యుగ వర్తనంబులు జెప్పుట.

కందార్థములు.

ఆం-కం॥ అనుజావినుమి కృతాయుగ । మునను చతుష్పాద ధర్మ మునుగల్గియు స । జ్జనులై యందరు తమవిధు । లను హేమాత్రింబు దప్ప॥ దర్వ॥ కను వేగ ప్రవర్తించెవారు । ఆదరును పుణ్యాలోకమే బోయేరు । దనరదుర్గుణములునుండవు । పరిజాక్షయముయుండవు । ఘనుడౌహారి శుక్ల వర్ణుడయ్యా । ప్రజలనుహోర్చు దయామయుండయ్యా ॥

వ॥ తమ్ముండా వినుము కృతాయుగములో నాలుగు పాదముల ధర్మంబు కలిగి అందరు సజ్జనులై పుణ్య కార్యములు జేయుచు పుణ్య లోకంబు కేగుదురు మరియు రాగద్వేషాది దుర్గుణములుండవు భయ సంతాపవ్యాధి పరిజాక్షయములుండవు అందు భగవంతుండు తెల్లనివర్ణము గలవాడై ప్రజలకాపాడుచుండును.

భీ-వ॥ మహాత్మా త్రేతాయుగ సంగతి దెలుపవలయును.

ఆం-కం॥ పొందుగవిను త్రేతాయుగ । మందునను త్రిపాద ధర్మ మార్గాన్వితులై । నందముతో లోకులు గో । విందుని స్మరియింపుచును ॥ దర్వ॥ విధిగా యజ్ఞములు జేసేదారు । సవుడు! వారు యాగములోనర్చె దారు । అందుపాపంబు స్వల్పంబుజరుగును సుర । వంద్యుండౌ నాపరాత్ప రుండు । రక్తవర్ణుండై జగమునేలుచుండు.॥

వ॥ అనుజా త్రేతాయుగమందు మూడు పాదముల ధర్మ ప్రవ ర్తిల్లునందు జనులు నిత్య సత్య పరివర్తనులై యజ్ఞ యాగముల తపో దానాది క్రియల జేయుదురు అందు కొద్దిపాపంబు జరుగును నాయుగంబు నందు సర్వేశ్వరుడు రక్తవర్ణముగలవాడై పరిపాలనంబు జేయుచుండు.

భీ-వ॥ అగ్రజా ద్వాపరయుగ విషయములు విన్నవించుడు.

ఆం-కం॥ నా ప్రియతమ్ముడ వినుమిక । ద్వాపరమందున ద్విపాద ధర్మము నుండుగ । కోపిష్టులయ్యి కొందరు । పాపంబులు జేయువారు ॥

దరువు ॥ పరగానుయీాయుగంబునందూ । చక్రిధరుడైన నా అవతారించు।
నేపారగ కృష్ణావర్ణుడయ్యా జగము నంత । కాపాడుచుండువాడయ్యా ।
వేడ్కతో యీసంగతులు వినుమయ్యా ॥

వ॥ సోదరా ద్వాపరయుగంబున రెండు పాదముల ధర్మ నుండును కొందరు సత్యపరిహారులై పాపకార్యములు జేయుచుందురు అందు సర్వేశ్వరుండు కృష్ణావర్ణుడై జగము రక్షించుచుండు.

భీ॥ కలియుగ సంగతులు వినజేయుము.

ఆం-వ॥ కలియుగము నందు తమ్ముడ । నలరుగ నక పాద ధర్మమప్పుడు ప్రజలుగ । ఖలులయ్యి తమోగుణులై । పలువిధములై సపాప ॥
దరువు ॥ మాలుయెన్నో జేయునట్టివారు । మూర్ఖ వరుసయ్యి వెలగునట్టివారు । యిలమియందున అజ్ఞానులయ్యి భాగవతుల । దెలియుజాలకను దిట్టెదారు । మందటితోవ వారుగాంచలేరు ॥

వ॥ తమ్ముడా కలియుగమునందు వకపాద ధర్మమే నుండును అందు ప్రజలు ఖలులై తమోగుణులై మూర్ఖులై అజ్ఞానులై భగవద్భక్తుల దెలియక దూషించెటివారు.

భీ-వ॥ అన్నయ్యా యింకా కలియుగవర్ణనలెట్టివో తెలుపుము.

ఆం-కం॥ పరకాంతా అభిలాషయు । పరద్రవ్యంబులను నాశ బడు క్రూరాత్ముల్ । పరులగ గొట్టెటివారును । పరమేలును గని నోర్వని ॥
దరువు ॥ దురితాత్ములు కొందరుండేరు । సత్పురుషుల బహుగాబాధించేరు । పరగా రాగాదిగుణంబులతో గూడినవారై । పరమదుర్మార్గులయ్యేదారు। శమనుపురియందు బాధపొందెదారు ॥

వ॥ మరియును పర స్త్రీ పరద్రవ్యంబుల కాశబడువారు పరులను అన్యాయముగ గొట్టువారు పరులమేలుగని నోర్వనివారు సత్పురుషుల బాధించెటివారు రాగాది గుణంబులతో గూడినవారు పుణ్య పాపముల నెరుంగక ప్రవర్తించువారు అసత్యవాదులు పరమ దుర్మార్గులయ్యి యమ

లోకంబులో మిక్కిలి బాధబొందెదరు.

క॥ నేనధికుడననుచునుబహు। మానవులునుగర్వపడెరు మరికొంద రిలఁ। తాను దురాత్ముండై సు। జ్ఞానులగని నోర్వలేక ॥ దర్వ్॥ గ్రక్కున నష్టపెట్టెదారు। ఘనుల। గాంచియు వెక్కిరించెదారు। జ్ఞానంబులేక సద్గతిబడయలేకజన్మ। మూనువ్యర్థముగ జేసెదారు। వారు మాహాత్ములయ్యె చెడేదారు॥

వ॥ ఆ కలియుగంబున బహు మానవులు తానే గొప్పవాడనని గర్వపడుచుందురు మరి కొందరు తాము దుర్మార్గులై సుజ్ఞానులగువారిని గాంచి వోర్వలేక కష్టపెట్టెదరు పుణ్యాత్ములగాంచి వెక్కిరించెదరు జ్ఞానం బుచే మహాత్ములగువారిచేత కటాక్షంబు పొందబోక ఈజన్మను వ్యర్థముగ జేసెదరు ఆ యుగంబునందు భగవంతుండు పీతవర్ణుండై జగములను రక్షిం చుచుండును.




భీమాంజనేయులకు - వాదం - దర్వ్.

భీ॥ నీనాటి రూపుజూపు నిశ్చయంబుగానాకు। ధ్యానింతుఁగానిన్ను నేను ధన్యాత్మ పుణ్యపురుష॥

వ॥ అనయ్యా నీవు వనధి లంఘించి పోయిన రూపము జూపుము మీచరణ కమలములకు నమస్కరించెదను.

ఆం॥ ఓ నాతమ్ముడ నీవు నానాటి రూపుజూచి । యూ నిజంబుగా భయంబునొందగలవు వలదువలదు ॥

వ॥ ఓ తమ్ముడా నీవు యా రూపముగాంచినచో మిక్కిలి భయంబు జెందగలవు కావున నీకు ఆ వాంఛ వలదు.

భీ॥ ఏ మాత్రము భయపడనయ్యా ముమ్మాటికినమ్ము । నామీదక కరుణజేసి నతిశీఘ్రమెనాకుజూపు ॥

వ॥ అగ్రజా నేను యేమాత్రము భయపడను ముమ్మాటికి నమ్ముము దయగలవాడవై నతిత్వరగా జూపించుము.

ఆం॥ భూమిని శ్రీ విఠ్ఠలాఖ్యు పోషించిన తూపురాణి । స్వామిని ప్రార్థించినిపుడె జూపింతు జూడుమిపుడు ॥

వ॥ సోదరా చూడుము నాటి రూపము.

అని నిజరూపంబు జూపగా

సం - వ॥ ఆ రూపంబును గాంచి భయంబు జెందినవాడై చేతులు జోడించి,

భీ-వ॥ అతి భయంకరమై భూ నభోంతరములు నిండినదై ఆది అంత్యములు తెలియనిదైన నీరూపంబు జూడగా నాకు మిక్కిలి భయంబు కలుగుచున్నది. కావున నాయందు అనుగ్రహించినవాడవై ఈరూపంబు వదలి నాతో సంభాషించ వలయునని మిక్కిలి వినయ పూర్వకముగా ప్రార్థించుచున్నాడను.

సం - వ॥ ఆ రూపము వదలి యధారూపి కాగా భీముడు అంజ నేయులతో.

భీ-క॥ నీవంటి మహాశూరుడు । సేవకుడై నలరియుండ శ్రీరాముడు

యా । రావణుని సంహారించుట । యేవిధి చోద్యంబు నౌను యిలను మహాత్మా ॥

వ॥ నీవంటి మహాశూరాగ్రగణ్యుడు సేవకుడై యుండ ఆ శ్రీరామ చంద్రమూర్తి రావణాసురుని సంహారించుట యేమి చోద్యము.

వాదం — దరువు.

ఆం॥ వినుమికదెల్పెదనూ । నీవును బోవు విరులను జూడ ॥

వ॥ తమ్ముడా భీమా నీవు పోయే పుష్పములజాడ దెల్పెదను.

భీ॥ వినజేయుమి అన్నా । యేవనమందుగలవావిరులు ॥

వ॥ అగ్రజా అట్టి పుష్పములు యెచ్చట గలవు దెలుపుడు.

ఆం॥ ధనాధిపతి వనమూ । నందున నున్నావి యాపువులు ॥

వ॥ సోదరా కుబేరుని వనమందు ఆ పుష్పములు గలవు.

భీ॥ చనెదను నచ్చటికీ । దెచ్చెద నాపుష్పంబులు బహుగా ॥

వ॥ అన్నయ్యా నచ్చటికి నేగి యా పుష్పములు దెచ్చువాడను.

ఆం॥ ఎటులను బోయెదవో । నచ్చట యెందరో కావలియుందురు॥

వ॥ అనుజా అక్కడ యెందరో కావలి యుందురు నీవు యెట్లు బోయెదవో.

భీ॥ ఇటులను మీరననూ । నాకెంతో నాశ్చర్యంబాను ॥

వ॥ మహాత్మా తాము యిటుల బలుకగా నా కెంతో నాశ్చర్యం బగుచున్నది.

ఆం॥ అధిక సంఖ్యతోడా । యక్షులు దైత్యులు కావలియుందురు ॥

వ॥ తమ్ముడా అక్కడ అసంఖ్యాకమగు యక్షులు దైత్యులు కావలి యుందురు.

భీ॥ ఎదురై నవచ్చినచో । నాగదతో వారిని నేగొట్టెద ॥

వ॥ అగ్రజా వారు యెదురై వచ్చినచో నాగదతో వారిని గొట్టు వాడను.

ఆం॥ కోపమచటబడకలా । నాపుష్పంబులు దీసుక వెళ్ళుము ॥

ఆంజనేయుని దరువు.

అనుజా నినుజూడగ బ్రహ్మానందంబాయెగద । ఘనప్రేమతో ఫల ములు భక్షణము జేయుమివేగ ॥ అ ॥ గొప్పఆపదయు వచ్చిన కోరి నను దలచినచో । అప్పుడే నేతెంచియు సహాయంబును జేయువాడ ॥అ॥ మీకు నెగ్గునుజేయు ఆ కౌరవులను మీరు । ప్రకటంబుగను ద్రుంచి పొందెదరు విజయంబు ॥ అ ॥ ముందు రణమయ్యె కాలమున పార్థురథ ధ్వజంబు । నందుండి మీబలంబు నంతయు వీక్షించువాడ ॥అ॥ కరుణతో విఠలాఖ్యు కాపాడిన తూపురాణి । వారునీ ప్రార్థించుడీ జయంబౌ నిశ్చయముగను ॥

వాదం - దరువు.

భీ॥ పోయివత్తు । ఓపుణ్యపురుష పుష్పంబులకొరకై ॥ పోయివత్తు॥ నాయెడనీ కరుణజేసచటికి । పోయే మార్గంబును జూపుమి నే ॥

వ॥ అన్నయ్యా ఆ పుష్పముల కొరకయి పోవువాడను నాయందు దయగలవాడవై యచటికి పోయేమార్గము నాకు జూపించుము.

ఆం॥ పోయిరమ్మా । నాప్రియ అనుజుడవైన ఓ భీమా ॥ పోయి రమ్మా ॥ నీయన్నను నీయనుజుల నందరి । నే యడిగితినని యనుము దప్పకను ॥

వ॥ సోదరా పోయిరమ్ము నీఅగ్రజుని నీ తమ్ముల క్షేమం బడిగితి నని చెప్పుము.

భీ॥ కోరుకోర్కెలే దీరుననుచు నాశీర్వదించుడి ॥ కోరుకోర్కె ॥
మేరుధీరగంభీర సంగర । శూరనీకు జోహారు లొనర్చెద ॥

వ॥ అయ్యా నాకోరిక సఫలం బవునటుల నాశీర్వాదము చేయుము నీకు నమస్కరించెదను.

ఆం॥ శూరావర్యా । నీ కోరిన కోరికలన్నియు దీరును పొమ్మిక ॥
శూరావర్యా ॥ శ్రీరజతాద్రి విహారుని దలచుచు । నారూఢిగ పుష్పంబుల కరుగుమి ॥

వ॥ తమ్ముడా ఆ కైలాస నిలయుడైన పరమేశ్వరుని ధ్యానింపుచు పొమ్ము నీకోరికలు సఫలంబవును.

భీ॥ కరుణించుడీ। ఓపరమపురుష సుందరస్వరూపవర్ణ। కరుణించుడీ॥
కరుణానిధి మీదరిశనభాగ్యము । మరియెన్నటికో నెరుగ జాలనిక ॥

వ॥ హే పుణ్యాత్మా దేవరవారి దర్శనభాగ్యము మరి యెన్నటి కవునోగదా.

ఆం॥ ధరయందునా విఠలకవీంద్రు రక్షణయొనర్చిన॥ ధరయందునా॥
పరగ తూపురాణ పురి పరమేశుని స్మరణ యొనర్చుడి జయము గలుగును ॥

వ॥ ఆపరమశివుని మీరు సదా యెల్లకాలము ప్రార్థించుడి మీకు తప్పక జయము కలుగును ॥


భీ-వ॥ అన్నయ్యా నిన్ను బాసిపోవుటకు కాళ్ళు ఆడుటలేదు. మాపై దేవరవారి పరిపూర్ణానుగ్రహము యెల్లప్పటికికూడ నుంచ వలయును. (అని నమస్కరించును యిద్దరు కౌగలించుకొని)

ఆం-వ॥ తమ్ముడా పోయిరమ్ము. నీవు జయముకలుగును యిదే

మారముగ పొమ్ము.

(ఆంజనేయులు నిష్క్రమించును)

సం-వ॥ భీముండు ఆంజనేయుల ఆజ్ఞను బొందినవాడై సౌగంధిక సరోవరమునకు పోవుచున్నంతలో.



యక్ష రాక్షసులు రాకడ - దరువు.

ధనాధిపతి వనమును గాపాడెటి । ఘన యక్షులమూ దైత్యులము ॥ ధ ॥ కుల పర్వతముల నలరుగ బంతుల । నలవేసెటి బల వంతులమూ ॥ ధ ॥ యెంచరాని వీరులమైనను మే । మంచితముగ వధి యించెదమూ ॥ ధ ॥ ధరణి తూపురాక్ పురహారు నిరతము । స్మరణ యొనర్చెటి వారలము ॥ ధ ॥

వ॥ కుబేరుని వనమును గాపాడునట్టి మేము యక్షులము వీరు రాక్షసులు.

సం-వ॥ యక్షులు రాక్షసులు కుబేరుని సౌగంధిక సరోవరము చుట్టు కావలి యుండుసంతలో భీముడు వచ్చి కుబేరుని సౌగంధిక సరోవరమును జూచి వర్ణించుట.

భీము - దరు్వ.

ఎంతసుందరంబు వర్ణించ నశక్యంబు । శాంతుడౌ కుబేర శ్రీమంతుని వనంబు ॥ ఎం ॥ కదళీ దానిమ్మలు ఖర్జూర ద్రాక్షలు । బదరీ సేరేడులు రంభాఫల వృక్షంబులు ॥ ఎం ॥ పొన్నలు చామంతులు పొగడలు చంపకములు । పున్నాగ చెంగల్వ జాజి పచ్చని గన్నేరులు ॥ ఎం ॥ మల్లెలు మధ్యాహ్ననాగ మల్లెలు గులాబులుం । మొల్లలు గన్నేరు పుష్పములు కదంబరములు ॥ ఎం ॥ కరవీరలు తుమ్మి యెఱ్ఱగన్నేరు తరువులు । వరగ నందివర్ధనములు పచ్చని తురాయిలుం ॥ ఎం ॥ గిరిమల్లె పుష్పముల్ గోరంటతురాయిలుం । అరవిందంబులును పాటలంబులు చిరిబిల్వముల్ ॥ ఎం ॥ కాశీరత్నంబులు త్రికాలమధ్యాహ్నముల్ । వాసిగ యిందీవరములు నకుళంబుల వృక్షముల్ ॥ ఎం ॥ మాలలనామణియుగోరినట్టి కమల పుష్పముల్ । చాలగలవు చూడగ బహు సంతసంబునౌయిక ॥ ఎం ॥ ఎక్కడజూచివలెక్కకు మిక్కిలైనవీరులుం । యిక్కడ జాగ్రితతో కావలుండియున్నవారిలం ॥ఎం ॥ కరుణతోడ విత్తలాఖ్యు కాచినట్టి తూపురాం । హనుని ప్రస్తుతించుచునే నచటికిదే వెళ్ళెదం ॥ ఎం॥

సం_వ॥ అనుచు నావనంబు కడకు బోవునంతలో భీమునిం గాంచి యక్షరాక్షసులు యేమనుచున్నారన.

యక్ష - రాక్షసుల- దరు్వ.

మనుజవరేణ్య । యిందును వచ్చు మీరలెవరు ॥ మనుజవరేణ్య॥ ఘనుడైనట్టి కుబేరువనమిది యిక్కడికి యేమి । పనిగురించి నీవిక వచ్చినవో తెలుపంగవలయు ॥

వ॥ అయ్యా యిది అలకాపురి నాధుడగు కుబేరురుని వనము. ఇక్కడికి యేమి పనిగురించివచ్చినట్టి మీరలు యెవ్వరో తెలుపవలయును.

భీముడు.

వినుడి మీరలూ । నావిధము మీకుచెప్పెదాను ॥వినుడిమీరలు॥

ఘనబలుడగు పాండు నృపతి తనయుండను ధర్మరాజు । అనుజుండను వాయువరంబున బుట్టిన భీముండను ॥

వ॥ అయ్యలారా చంద్రవంశజుడగు పాండురాజు కుమారుండను ధర్మరాజు తమ్ముండను వాయు వరంబున జనించిన భీమసేనుండను నామంబు గలవాడను.

యక్ష – రాక్షసులు.

ఎందుకోసమురా । మీరిందు నేగుదెంచినారు ॥ ఎందుకోసము ॥ పొందుగ యింతైన దాచకోకను తొందరతోడ । సందేహము లేక సవిస్తారముగను దెలుపవలయు ॥

వ॥ రాజేంద్రా తాము యెందుకొరకు వచ్చినవారలో సందేహము లేక విన జేయవలయును.

భీముడు.

గంధమాదనా । గిరికడ మేమునుండ గాను ॥ గంధమాదనా॥ అందంబై వేయిపత్రములతో గల్గు కమలము మా । ముందరపడ గనియు నా ముదితాపువ్వులను గోరె ॥

వ॥ నేను నాభార్య గంధమాదన పర్వతమువద్ద నుండగా గాలి వశమున నొక సహస్రపత్ర కమలము మా యెదుటబడగా దానిసింగాంచి నాభార్య అట్టి పుష్పములు దెమ్మని గోరెను.

యక్ష – రాక్షసులు.

అటులబడినచో । యిచ్చటనే మున్నావటంచు ॥ అటులబడినచో ॥ యెటులమీకుదెలిసె దెలిసి యెట్లుమీరు యింతవరకు । తటకున వచ్చితివో సత్యాశ్చర్యకరంబాను ॥

వ॥ అటుల బడిన పిమ్మట అట్టి పుష్పములు ఇచ్చట గలవనుచు

మీకు యెట్లు దెలిసె. దెలిసియు యింతవరకు తాము యెట్లు వచ్చితిరో మీరాకడకు మాకు మిక్కిలి యాశ్చర్యకర మవుచున్నది.

భీముడు.

పటుతరంబుగ ౹ వరమహాత్ము డీజాడ దెలుప ॥ పటుతరంబుగ ॥ నిటలాక్షుని నామంబును నిరతముభజయించుచు ని ౹ చ్చటికి వచ్చినాడను పుష్పంబుల దీసుకపోగను ॥

వ॥ గాలి వీచినదిగ గ్రహించి వర మహాత్మునిచే జాడదెలిసి ఆ పరమేశ్వరుని ధ్యానింపుచు పుష్పములు దీసుకొని పోవుటకు నిచ్చటికి వచ్చినవాడను.

యక్ష - రాక్షసులు.

ధరణియందునా ౹ విఠ్ఠల కవీంద్రు రక్షించిన ॥ ధరణియందునా ॥ వరగతూపురాణిపౌరి వారుని నుతించెటి అలకా ౹ పురిభూపాలుం డగు కుబేరునడిగి గొనుపొమ్మి ॥

వ॥ ఇందు దేవర్షిగణంబులు దేవతాపూజలు మునీశ్వరులు తపంబులు జేయుచుందురు ఇందలి జలంబులు అమృతముతో సమానమైనవి యిచ్చటికి సామాన్య మానవులురాను నశక్యంబు యిక్కడ పదివేల రాక్షసులు మరియు అనేక యక్షులు కావలియుందురు. ఇంతవరకు వచ్చిన వీరుండెవ్వడును లేడు. నీవు ఏలాగు వచ్చితివో నీరాకడమాకు ఆశ్చర్యంబు కలిగించుచున్నది. నీవు ధర్మరాజు అనుజుండవు మీరు ధర్మంబు దప్పని వారు నీవు సౌగంధికకమలములు గొనియెదవేని కుబేరుని కెరిగించి వారి ఆజ్ఞతో తీసుకొనిపొమ్ము.

సం-వ॥ అంత భీముడు వారి మాట తిరస్కరించినవాడై వనములోపలికి పోయి పువ్వులు గోయగ యక్ష రాక్షసులు కోపగించిన వారై.

(భీముడు - యక్షరాక్షసులతో యుద్ధము చేయుట)

యక్షరాక్షసుల - దరువు.

వలదని దెలుపగ వృక్షముల్ నరక పూవులు గోయుట న్యాయమా నా! యిలనాథుడవై యిట్లుజేయనీ । తలనరికి వేతుము గనుమిక్కడ ॥

వ॥ ఓయీ వలదని చెప్పుచుండగ వినక పూవులు గోయుట న్యాయమా నీవుకూడ వక రాజవై యిట్లు జేసినచో నీతలను నరుకు వారలము.

భీముడు.

తులువలార మీరలు రండీ నాతో యుద్ధము గావించండీ । వలు తుచ్ఛపుమాటలు బల్కిన మి । మ్మందరను కాలపురమునకునుబంపెద ॥

వ॥ ఓరీ దుర్మార్గులారా రండీ యుద్ధమునకు యిటువంటి తుచ్ఛపు మాటలు బలికినచో మిమ్ములను యమపురి కంపువాడను.

యక్ష - రాక్షసులు.

శూరుడననుకొని విఱ్ఱవీగి హంకారముతో డను బల్కెదవా । పో రుమరమ్మిక పొందుగనివ్వాడే । జీరి వేసెదము పారిపోకుమిక ॥

వ॥ ఓరీ నేను వాక శూరుడననుచును యన్నమిన్న మెరుంగక అహంకారముచే బలుకుచుంటివా పారిపోక నిలువు నిన్ను యిప్పుడే జీరి వైచువారలము.

భీముడు.

క్రూరులార మీరలు రాండీ । నాగద దెబ్బలు వచ్చెగనండీ । ధా రుణిలో విశ్వలును నేలిన । భూరి తూపుగాణ్ణ పురహరునమ్మెద ॥

సం॥వ॥ యుద్ధములో భీమునిచే దెబ్బలు తిని **యక్ష రాక్షసులు**

కుబేరుని కడకు బోవునంతలో,



కుబేరుడు రాకడ - దర్వు.

ధనాధిపుండను ఘనుండనే శ్రీశ । జనోద్ధరుండను ననుగనరా ॥ ధ ॥ దుష్టాధములను ద్రుంచివేసియును । శిష్టులనేలెటి శ్రేష్టుడరా ॥ ధ ॥ చారురత్న మణిహారుడఁగం । ధీరుడఁ సుకుమారుడరా ॥ ధ ॥ అలకాపురినివాసుండను విఠ్ఠల కవిపోషణుడనువినరా ॥ ధ ॥

సం-వ॥ కుబేరుడు వచ్చి సింహాసనముపై కూర్చుండు నంతలో యక్షరాక్షసులువచ్చి యేమనుచున్నారన,

యక్ష - రాక్షసుల - దర్వు.

దండముల్ చండా ప్రచండ దోర్దండ భూప । దండివాడొవడో నేగుదెంచెనున వనమునకు ॥ దం ॥ ఇందువంశజుడట యిల పాండవేయుడట । సుందరాంగ ధర్మరాజు సోదరుడట భీముడట ॥ దం ॥ వలదు వలదనగ వినక వనములోపలికిజొచ్చి । నలంపుష్పములుదెంపినాడు యేమందుమయ్యా ॥ దం ॥ కోపగించి వానితోడ ఘోరయుద్ధంబు జేయ । పాపకారివాడు గదతో బాగుగా మమ్ములను గొట్టె ॥ దం ॥

కుబేరునికి - యక్ష రాక్షసులకు

వాదం - దరువు.

కుబే॥ ఏమేమిజరిగెనిపుడు యెరిగించుడీ నాకు । నామది కాశ్చర్యం బునాయెను మీరలు దెలుప ॥

వ॥ యక్ష రాక్షసులారా ఏమివిషయములు జరిగినవో తెలుపవల యును నాకు మిక్కిలి యాశ్చర్యంబు కలుగుచున్నది.

యక్ష॥ ఓమహాత్మనీకు మేము ఏమని జెప్పుదుమయ్యా । భీముండట మీదువనంబునకు విచ్చేసెనయ్యా ॥

వ॥ మహాత్మా నీతో మేము ఏమని జెప్పవలయును. భీముండను నామంబుగలవాడట యతడు దేవరవారి వనమునకు విచ్చేసెను.

కుబే॥ ఎందుకొరకు నాతండు నేతెంచినాడన నే । సందేహములేక సవిస్తారముగా వినజేయుడీ ॥

వ॥ అతడు ఎందుకొరకు వచ్చితిననెను ఆ విషయము సవిస్తార ముగా జెప్పవలయును.

యక్ష॥ అందంబౌవేయి పత్రముల కమలంబుల కొరకై । పాందుగ నే తెంచితినని బలికెను మాతోనతండు ॥

వ॥ అయ్యా సహస్ర పత్రి కమలంబులకొరకై వచ్చినానని మాతో చెప్పెను.

కుబే॥ ఆపలుకులువిని మీరేమన్నరో అవిూదటను । ఆపాడుపోరు యెందుకని జరిగే దెలుపవలయు ॥

వ॥ ఆపలుకులు విని మీరు ఏమంటిరి అతనితో ఆపాడు యుద్ధము యేల సంభవించెను.

యక్ష॥ భూపాలా మీయాజ్ఞను బొందివచ్చిన తదుపరి । అపుష్పం

బులను ముట్టుమన నాతడు వినడాయెను ॥

వ॥ ప్రభువులవారి ఆజ్ఞను బొంది ఆపుష్పములు ముట్టవలయునని అనగా నాతడు మా మాటను వినడాయెను.

కు బే॥ వినబోకను నాతం డేవిధమును జేసెను పిమ్మట । దనరగ జరిగిన విషయంబును నాతోడను దెల్పుడి ॥

వ॥ వినబోక ఆతడు యేమిజేసెను పిమ్మట జరిగిన విషయంబులు చెప్పవలయును.

యక్షు॥ ధనపతి మా మాటలు వినకను పుష్పంబులును గోయ । గనె మాకు నతనికి రణమును గల్గెను నిక్కంబు ॥

వ॥ దేవా మా మాటలు వినక పుష్పముల గోయగా నప్పుడు మేము అతనితో యుద్ధముచేయవలసి వచ్చెను.

కు బే॥ నామిత్రుని వరమున జననంబొందిన భుజబలుండు । ఆ మను జాధిపుచే యుద్ధము ఎందుకు జేసినారు ॥

వ॥ నా మిత్రుడగు వాయుదేవుని వరంబునలన జన్మించినవాడు వారలు మిక్కిలి పుణ్యాత్ములు సత్యవాక్య దురంధరులు అట్టివానిచే యెందులకు యుద్ధము జేసినారు. మీరలు పొండు నే నిప్పుడే రథంబుపై వచ్చువాడను.

సం-వ॥ రథాంగుడై కుబేరుడు రాగా కుబేరుని గాంచినవాడై భీముడు యేమనుచున్నాడన.

భీము - దరువు.

వందనంబులు జేతు । అరవిందనయన ఆనందహృదయ నే ॥ వందన ములు జేతు ॥ సుందరరూపక సుజనవినుత గుణ । సాంద్ర ధనాధిప శాంత రూపనే ॥ వం ॥ ధన్యాత్ముడనైతి । తమదర్శనభాగ్యంబును నే బొందితి ।

పుణ్యపురుష నీవునునగుపడనా । జన్మలెరించెక్ జయములొ గెలుగుక్ ॥

కుబేరుడు — భీమునితో

వ॥ పవన తనయా నీ బల పరాక్రమమునకు కడు సంతోసించితిని మీరు కడు ధర్మాత్ములు కావున నీవు యేమి కావలయునో కోరుము నొసంగువాడను.

భీ—వ॥ మహాత్మా గంధమాదన పర్వత సమీపమున నేను ద్రౌపతి విహరించుచుండగా గాలిచే ఈ సహస్రపత్రకమలములు మహా ఎగురుటచూచగా జూచి ద్రౌపతి ఇటువంటి పుష్పములు కొన్ని కావలయునని కోరిన గాలి వచ్చినదిశను బట్టి నేను యింతవరకు వచ్చినాడను అనుగ్రహించి నొసగుము పోవువాడను.

కుబే-వ॥ మంచిది నాయనా నీవు అలాగే నొసగువాడను.

అని సేవకుని పిలిచి

వ॥ సేవకా కొన్ని సహస్రపత్ర కమలములు దెంచి తీసుకరమ్ము.

సం—వ॥ సేవకుడు దెచ్చి యివ్వగా అట్టి పుష్పములు భీమునకొసగి.

కు—వ॥ పాండునందనా నీవు గోరిన పుష్పములు నొసంగుచున్నా డను పొమ్ము అచ్చట నీ అగ్రజుడు నీ రాకకు యెదిరిచూచుచున్నాడు తొందరగా పొమ్ము.

భీ — వ॥ దేవా మీకిదే వందనంబులు సెలవొసంగుడు పోయి వచ్చెదను.

కు — వ॥ భీమసేనా పోయిరమ్ము.

సం—వ॥ భీముడు రాకపోయెనని ధర్మరాజు అనుకొని ద్రౌపతితో యేమనుచున్నాడు.





ధర్మ - ద్రౌ - వాదం - దర్వు.

ధ॥ నారీమణిరో । యిల నాతమ్ముడు భీముడు రాడాయెను ॥ నారీ ॥ ఘోరఅడవిలో దారితప్పియెటు । జేరెనో మనమిపుడేమి జేయుదము ॥

వ॥ హే నారీ భీముం డింతవరకు రాడాయెను కారణము తెలియదు.

ద్రౌ॥ ధారుణీశా । మణిహారంబులు ॥ ధారు ॥ నారూఢిగ నే గోరగ నతడీ । దారిబోయె అస్త్రములు ధరించియు ॥

వ॥ నాథా మీకు జూపించిన పుష్పము అటువంటివి కొన్ని నేను గోరగా నాతడు బాణంబుల ధరించి యీశాన్యదిశకు బోయువాడాయెను.

ధ॥ వనితా పదుమీ ॥ నాఅనుజుడైన భీముని వెదుకుదమికి ॥ వని ॥ మనమునకెంతో దిగులును బొందుచున్నాను । డెందము తోచగదాయెను విధి ॥

వ॥ ప్రేయసీ పదుము నా అనుజుడైన భీముని వెదకుదము ఈ ప్రాంతములో బహు బలవంతులగు రాక్షసులు గంధర్వులు సంచరించుచుందురు అందుగురించి నా మనంబు చాల దిగులు బొందుచున్నది.


ద్రౌ॥ మనుజాధీశా । యటులను చింతను చేయకు నీవు ఓ ॥

మను ॥ మనలనెల్ల రక్షణజేసెటి కృ। ష్ణుని ప్రార్థింపుమను జనువనుా ఓ॥

వ॥ మనోహరా తాము యేల చింతజేసెదరు మనల రక్షించుచున్నట్టి శ్రీకృష్ణుని ధ్యానించుచు పోదము పదుము.

ధ-వ॥ చెలియా ధౌమ్య రోమశ మహామునులిద్దరుండ వచ్చే వేళ అయినది వారు నేనె చగనే అడిగి నీ తపోణమే పోవలయును.





ధౌమ్యుడు – రోమశమహాముని రాకడ.

దర్వు.

శ్రీ పార్వతిరమణా । త్రినయనా ॥ శ్రీపార్వతి రమణా ॥ గోపతి వాహాన పాపవిమోచన । తాపసనుత యీశా । గిరీశా ॥ శ్రీపా ॥ పరమ పావన పన్నగభూషణ । సురవందిత చరణా । పావనా ॥ శ్రీపా ॥ ధగ తూపురాక్షమందిర శ్రీవిఠ్ఠల । వరదా జగధీశా । మహేశా ॥ శ్రీపార్వతి॥

సం – వ॥ ధౌమ్య రోమశులు రాగ ధర్మరాజు లేచి యేమను చున్నాడన.

ధ-వ॥ మహాత్ములారా మీ దివ్య చరణారవిందములకు నమస్క-రింపుచున్నాడను.

ధౌ-వ॥ ధర్మజా శుభమగుగాక. నీ ముఖమును చూడగా కృష్ణ

పక్షు చంద్రుని వలె గాన్పించుచున్నది కారణ మేదియో నెరంగించ వలయును.

వాదం - దర్మ్యా.

ధ॥ ఓమహాస్నీయులార రండీ । నాదూ విన్నప మాలకించండీ । నా మాద్దుఅనుజుడైన భీముండిపుష్పములకు । యీా మహిని బోయినవాడు యింతవరకు రాడాయెను ॥

వ॥ మహాత్ములారా యీా ఆసనముపై గూర్చుండుడి. నా సోదరు డగు భీముడు సహస్రపత్రి కమలములకు నాతో చెప్పకయే పోయినాడు యింతవరకు రాడాయెనని వ్యాకులము కలుగుచున్నది.

రో॥ భూమీశ నీవు యెట్టిచింత జేయబోకు ఓ సద్గుణశాంత । నీ ముద్దుతమ్ముడైన భీముండే బాధలేక । క్షేమంబుతోను వచ్చు చిన్నబోకుమి యిపుడు ॥

వ॥ రాజేంద్రా నీసోదరుడగు భీముడు యేాటి బాధలు పొందక క్షేమంబుతో వచ్చువాడుగనుక నీవు యేమాత్రిము చింత జేయవలదు.

ధ॥ ఘోరంబౌ యీావనమునందూ బహుక్రూరమృగములు దిరుగు చుండు । కోరివాడుబోయిన కుసుమము లెచ్చటగలవో । యేరీతి వాడు నిందు నేతెంచునో డెలియజాల ॥

వ॥ అయ్యలారా యీా ఘోరారణ్యమందు బహు క్రూరమృగం బులు మరియు మహాబలవంతులగు యక్షులు రాక్షసులు సంచరింపుచుం దురు యిదియునుంగాక వాడుబోయిన యీా పుష్పములు ఎచ్చటగలవో వాడు యెట్లు వచ్చునోకదా.

ధో॥ ధారుణీధవ అట్లనబోకునీవు । ధైర్యంబు యేమి వదులబోకు । ధీరుండు సంగర శూరుడగునట్టి భీము । మా రయంబునను పుష్పంబులు దీసుక నిపుడేవచ్చు ॥

వ॥ భూపాలా నీవు అధైర్యపడవద్దు శూరుడగు భీమసేనుడు పుష్పములు దీసుకొని తప్పక రాగలడు.

ధర్మరాజు అర్జునునితో

అనుజా ఓ విజయా లేలెమ్మా । నీ అస్త్రంబులు దాల్చి యిందు రమ్మా । దనర యీాశాన్య దిశకును పుష్పంబుల కొరకై । మన భీముడు

బోయి యింతవరకై నను రాడాయెను ॥

వ॥ అర్జునా నీ దివ్యాస్త్రములు దాల్చినవాడవై వెడలుము మన భీమసేనుడు సహస్ర పత్రి కమలంబుల కొరకై బోయి యింతవరకును రాడాయెను.

అర్జునుడు ధర్మరాజుతో

మానసిజసంహారుడైన ఉ । మాధవుని ధ్యానిం తామన్నా । ఘన దివ్యాస్త్రములుదాల్చియును వచ్చినాడను చ । యన్యాన బోవుదము ఆలి శ్యమ్ము [illegible] జేయవలదు ॥

వ॥ అన్నయ్యా శ్రీపరమేశ్వరుని ఆజ్ఞ ప్రకారము అస్త్రములుధరించి వచ్చినాడను [illegible] ఆలశ్యము చేయవలదు అపరకృష్ణ [illegible] ధ్యానింపుచు పోవుదము [illegible]

ధ॥ భాసూరముగ [illegible] రక్షించిన మాపురాణి [illegible] వాక్యమార్చి [illegible] ధ్యానమొనర్చుచును త్వరగను బోవుదము ॥ [illegible]

[illegible]॥ మహో [illegible] అర్జునా [illegible] అపర కృష్ణుని ధ్యానింపుచు పద్దము [illegible]

సం–వ॥ వీరలు భీముని కొరకు వచ్చు చుండగా భీముడు [illegible] పొందినవాడై వచ్చుచుండ [illegible]

ఒం [illegible] వందనములు శ్రీ అగ్రజ । వందనములు నీకు [illegible] మహాత్మా । వందనములు శ్రీ ధౌమ్యుడ । వందనములు [illegible] వనజంబులకు ॥ [illegible]

। [illegible] ధర్మ [illegible] ॥

[illegible]ధ॥ అనుజా [illegible] సాహసము జేసి పుష్పములకు । జననావు [illegible] కిట్టులను జేయన్యాయంబా ॥ [illegible]

[illegible]వ॥ తమ్ముడా భీమా ఈపుష్పములకొరకు ఈయందు బోయితివి యీ ఘోరారణ్యమందు ఇంతసాహసము జేసినంటరిగా నీవుపోవుట న్యాయమా [illegible]

భీ॥ వినుమన్నా ఇట్టిపుష్పములను [illegible] తెచ్చుటకు పోగ । హనుమంతుడు దారికిపోదం నగుపడి [illegible] ॥ [illegible]

[illegible] అనుజా । ఇట్టి పుష్పములకొరకు [illegible] దారి [illegible]

మహాత్ముండగు హానుమంతుడు దర్శన మొసగి ఆశీర్వదించెను.

అ॥ అన్నా ఆమారుతిని గన్నా నీభాగ్యంబు । నెన్నాగ అజునీ కైననుగూడ వశముగాదు ॥

వ॥ అన్నా ఆ హానుమంతునిగన్న నీభాగ్యంబు నెన్నగ ఆ బ్రహ్మ దేవునికైన వశముగాదు.

ధ॥ ధన్యాత్ముండా మారుతిదర్శన మెట్టులనిచ్చె । పన్నుగ నగు పడి యేమని పలికెను । త్వరగా జెప్పుమి ॥

భీ॥ కోరి నేబోవునట్టి దారికి తన వాలముంచి । ఘోరనిద్ర జెందుచుండ కోతని దలచియు లేపితి ॥

వ॥ అన్నయ్యా నేను బోవునట్టి దారికి అడ్డముగా తోకనిడి ఘోర నిద్రయందుండెను. నేను యేదో వక ముసలి కోతియని భావించి సింహనాదముజేసి లేపితిని.

అ॥ శూరుండైనట్టి ఆ మారుతిలేచియు నేమనె । ధారుణి నాతోడ సవిస్తారముగా జెప్పుమయ్య ॥

వ॥ అన్నా ఆ శూరాగ్రేసరు డగు హానుమంతుడు లేచి ఏమనెను పిమ్మట హానుమంతుడని నీకు యెట్లు తెలిసెను ఆ సమాచారం బంతయు దెలియజేయుము.

భీ॥ తనవాలముజరిపియు దారినివ్వుమటంచు నేను । అన నాతడు నన్నుజరిపియును పొమ్మన కదులదాయె ॥

వ॥ అప్లునా యతడు కడువృద్ధుండను చేతగానివాడను నా తోకను జరిపిపొమ్మనగా నారెండుహస్తములతో జరిపినా జరుగనందున యెవరో సత్పురుషులని గ్రహించి ప్రార్థించగా తనస్థితినొసంగించి తాను వనధిదాటిన రూపముజూపించి దయామయుండై యీపుష్పములజాడ దెలుపగా ఆ కుబేరునివనంబుకడకుబోయి యచట రాక్షసులతో యుద్ధంబుజేయగా మహాత్ముండగు కుబేరుడరుదెంచి నన్నుగాంచి సంతోషించినవాడై యీ పుష్ప ములనొసంగి ఆశీర్వదించి బంపినవాడాయెను.

భీ॥ వనితామణి నీవును గోరిన పుష్పంబులను దెచ్చి । తిని ప్రేమతోడను నైకొని సంతసమును బొందుము ॥

వ॥ ప్రేయసీ నీవుగోరిన పుష్పంబులను తెచ్చినాడను గైకొనుము. అని యిచ్చెను.

ద్రా॥ పరమా ముదమాయె యీవిరులజూడగనాకు । నరనాథ నీకు జోహారులు యొనర్చెదాను ॥

వ॥ మనోహరా నీయొక్క దివ్య చరణారవిందములకు నమస్కరింపు చున్నాను యిట్టిపుష్పములజూడగా మిక్కిలి సంతోషంబాయెను.

ధ॥ ధరణీయందున శ్రీవిఠ్ఠలును రక్షించినట్టి । పరగ తూపురాణి పౌరిహారునీ స్మరియింతాము ॥

వ॥ సోదరులారా మనము అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడగు ఆ శంకరుని ధ్యానించగ సకల శుభంబులు కలుగును.

మంగళహారతి.

మంగళమిదె యీశ । గిరీశ ॥ మంగళమిదెయీశ ॥ గంగాధరముని పుంగవనుతభసి । తాంగగోరాజతురంగ శ్రీలింగా ॥ మం ॥ పరమ పావన పన్నగభూషణ । సురనుతచరణా శూలాధరణా ॥మం॥ వాసిగ తూపురాణ వాసపరాత్పర । భాసురవిఠ్ఠల దాసవరదజయ ॥ మం ॥

సంపూర్ణము.



కొండా శంకరయ్యగారి ప్రీమియర్ పవర్ ప్రెస్, సికిందాబాదు.